క్లుప్తంగా

సన్నాహక సభకు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు



ఎమ్మార్పీఎస్ నాయకులకు మద్దతు తెలుపుతున్న జంగారెడ్డి

కందుకూరు: మహేశ్వరంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వేల గొంతులు, లక్ష డప్పుల పేరుతో నిర్వహిస్తున్న భారీ సన్నాహక సభకు కందుకూరు నుంచి మంగళవారం ఎమ్మార్పీ ఎస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఎమ్మా ర్పీఎస్ మండల అధ్యక్షుడు మల్లేపల్లి కృష్ణమా దిగ ఆధ్వర్యంలో చౌరస్తాలో డప్పులతో ర్యాలీ నిర్వహించారు. వారికి జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి, మాజీ ఎంపీపీ మంద జ్యోతిపాండు తదితరులు మద్దతు తెలి పారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకుడు జి.జంగయ్యమాదిగ, సీనియర్ నాయకులు చిర్ర సాయిలు, మంద సాయిలు, మస్కు బాబు, జి.భిక్షపతి, టి.దేవేందర్, మంద నర్సింహ, పెద్ద రామయ్య, పాండు, రాజు తది తరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజినల్ ఇంజినీర్ కే.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ డెంటల్ కాలేజ్, హుడా కాంప్లెక్స్, కమలానగర్, నర్సిం హపురికాలనీ, నేతాజీనగర్, పుష్పాగార్డెన్స్, సరూర్‌నగర్, శారదానగర్ ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు. 11కేవీ ఆంధ్రకేసరినగర్ ఫీడర్ పరిధిలోని కాలనీలలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు. 11కేవీ దుర్గానగర్ ఫీడర్ పరిధిలోని కాలనీల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, వినియోగ దారులు ఈ విషయాన్ని గమనించి సహకరిం చాలని ఆయన కోరారు.

తుక్కుగూడ ప్రత్యేకాధికారిగా శ్రీనివాస్



ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న కమిషనర్ వాణి

తుక్కుగూడ: మున్సిపాలిటీ పాలకమండలి సభ్యుల పదవీ కాలం ముగియడంతో ప్రభు త్వం ప్రత్యేకాధికారులను నియమించింది. తుక్కుగూడ మున్సిపాలిటీ ప్రత్యేకాధికారిగా సీడీఎంఏ(జేడీఎం) బి.శ్రీనివాస్‌ను కేటాయిం చారు. దీంతో మంగళవారం పుర కార్యాల యంలో ప్రత్యేక అధికారిగా శ్రీనివాస్ బాధ్య తలు స్వీకరించారు. ఆయనకు మున్సిపల్ కమి షనర్ ఏ.వాణి తమ సిబ్బందితో కలిసి ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పుర ప్రజల కు అందు బాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం తో పాటు,అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కా ర్యక్రమంలో మేనేజర్ పర్వతాలు, ఏఈ పి.గు ణాకర్, టీపీఓ వెంకట రఘునాథ్, సీనియర్ అసిస్టెంట్ మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

రీసైక్లింగ్‌లో మోడల్ స్కూల్‌కు బహుమతి



బహుమతులతో ప్రిన్సిపాల్, విద్యార్థులు

కందుకూరు: ఐటీసీ వావ్ ఇంటర్ స్కూల్ రీసై క్లింగ్ ఛాంపియన్ షిప్‌లో మండల పరిధిలోని నేదునూరు మోడల్ స్కూల్, కళాశాల ద్వితీయ బహుమతిని దక్కించుకుంది. ఐటీసీ సంస్థ వావ్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశా లల్లోని విద్యార్థులకు ఇళ్ల వద్ద, పాఠశాలల్లో వేస్ట్ పేపర్లు, ఇతరాత్ర వేస్ట్‌ను పడేయకుండా సేకరించి వారికి అందించి పర్యావరణాన్ని కాపాడటంతో పాటు ఆ వేస్ట్‌ను తిరిగి ఉప యోగం అయ్యేలా చేస్తూ వారిని ప్రోత్సహిస్తోం ది. వారు అందించిన వేస్ట్‌ను బట్టి వారికి అవ సరమైన పెన్నులు, పుస్తకాలు, పెన్సిళ్లు వం టివి అందిస్తూ పర్యావరణాన్ని కాపాడేలా వారికి అవగాహన కల్పిస్తోంది. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇలా వేస్ట్ సేకరించి ఇచ్చిన ప్రభుత్వ స్కూళ్లలో నేదునూరు మోడల్ స్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచింది. వ్యక్తిగత విభాగంలో కూడా అదే స్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి ఆనగొంది దిలీప్‌కుమార్ ప్రథమ స్థానంలో నిలిచాడు. మంగళవారం ఐటీసీ సంస్థ రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో స్కూల్ తరఫున ప్రిన్సిపాల్ విష్ణుప్రియకు ద్వితీయ బహుమతిని, దిలీప్‌కు మార్‌కు ప్రథమ బహుమతిని నిర్వాహకులు అందించారు.

తాగునీటి కష్టాలు



మాన్యగూడలోని ప్రాథమికోన్నత పాఠశాలలో భోజనం వడ్డిస్తున్న నిర్వాహకురాలు అనసూయ

కందుకూరు: మాన్య గూడలోని ప్రాథమికో న్నత పాఠశాలలో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. కొద్ది రోజులుగా ఆ పాఠశాలకు తాగునీరు సరఫరా కావడంలేదు. దీంతో వంట చేయడానికి నిర్వాహకులు బయటి నుంచి నీటిని తెచ్చుకోవా ల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులు కూడా తమ తమ ఇళ్ల నుంచే బాటిళ్లతో తాగునీరు తెచ్చుకుంటు న్నారు. ఆ పాఠశాలలో వంట గదితో పాటు ఇత రత్రా మౌలిక సదుపాయాలను దాతల సహకారం తో అక్కడి ఉపాధ్యాయులు పూర్తి చేయించారు. ప్రస్తుతం వంట గది నిర్మించినా ఇంకా ప్రారంభించ లేదు.

నేదునూరు ప్రాథమిక పాఠశాలలో..

నేదునూరు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యా యుడు రాజశేఖర్ ప్రత్యేక చొరవతో మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో సత్యసాయి సేవా సంస్థ ద్వారా విద్యార్థులకు అందిస్తున్న చిరు ధాన్యాలతో చేసిన పట్టీలు, రాగి మాల్ట్, రాగి బిస్కె ట్లను అందజేస్తున్నారు. నిత్యం ఒక చిరుధాన్యంతో చేసిన చిక్కీతో పాటు రోజు విడిచి రోజులో రాగి మాల్ట్, రాగి బిస్కెట్లు పంపిణీ చేస్తున్నారు. అప్పుడ ప్పుడు ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యం ఉడి కించిన తర్వాత ముద్దగా మారుతుందని నిర్వాహ కులు వాపోయారు.



మాన్యగూడలో ఇంటి నుంచి తెచ్చుకున్న బాటిళ్లతో భోజనానికి ఉపక్రమించిన విద్యార్థులు

సబితారెడ్డిని విమర్శిస్తే సహించం



విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జయేందర్‌ముదిరాజ్

కందుకూరు: బీఆర్ఎస్ పార్టీని, మాజీ మంత్రి సబితారెడ్డిని విమర్శించే హక్కు జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొక్క జంగారెడ్డికి లేదని బీఆర్ఎస్ మం డల అధ్యక్షుడు మన్నే జయేందర్‌ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, నియోజకవర్గ సీనియర్ నాయకులు జీ.లక్ష్మీనర్సిం హారెడ్డి, కే.దశరథ విమర్శించారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. సబితారెడ్డి భిక్షతో బీఆర్ఎస్ పార్టీ బీ-ఫామ్‌పై పోటీ చేసి మా నాయకులు, కార్యకర్తల రెక్కల కష్టంతో గెలిచిన విషయాన్ని మరిచిపోద్దని హితవు పలికారు. గత ఐదేళ్ల ప్రభుత్వ పథకాలు మండలంలో జంగారెడ్డి చేతుల మీదుగానే పంపిణీ చేసిన విషయం గుర్తు లేదా అని ప్రశ్నించారు. దళితబంధు, బీసీబంధు మీరు చెప్పిన వ్యక్తులకే కదా ఇచ్చిందన్నారు. ఇప్పుడు విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. మరోసారి తమ పార్టీని విమర్శిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు పి.ఆనంద్, ఎస్.శేఖర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్, మాజీ డైరెక్టర్ దేవీలాల్‌నాయక్, మాజీ సర్పంచ్ డి.జంగయ్య, నాయకులు ప్రవీణ్‌నాయక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, ఎస్.దర్శన్‌రెడ్డి, మన్నే నరేందర్ ముదిరాజ్, ఎం.రాజశేఖర్‌గుప్తా పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

ఆమనగల్లు: తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల గ్రామంలో ఫిబ్రవరి 7 నుంచి 9 వరకు జరి గే శ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మో త్సవాలకు నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవిని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానిం చారు. మంగళవారం ఆలయ ధర్మకర్త శ్రీనివాస మూర్తి నగరంలోని ఎంపీ నివాసంలో మల్లు రవికి ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, నాయ కులు అశోక్‌బాబు, నర్సింలు, అజీజ్ ఉన్నారు.

తొమ్మిది రోడ్లు.. రూ.15.59 కోట్లు

- రోడ్ల ఆధునీకరణ, మరమ్మతులకు నిధులు మంజూరు
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు: పంచాయతీరాజ్ విభాగంలో గ్రామీణ రోడ్ల ఆధునికీకరణ, మరమ్మతు పనులకు ప్రభుత్వం ఎంఆర్ఆర్ గ్రాంట్ నుంచి తొమ్మిది రోడ్లకుగాను రూ.15.59 కోట్లు మంజూరు చేసిం దని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయ ణరెడ్డి చెప్పారు. మంగళవారం ఆయన పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామీణ రోడ్లు నిర్లక్ష్యానికి గురయ్యాయ ని.. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. నియోజకవర్గ పరి ధిలో రోడ్ల అభివృద్ధి పనులకు రూ.500 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పం పామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి సహకారంతో ఆర్అండ్‌బీ, పంచా యతీరాజ్ రోడ్ల అభివృద్ధికి వివిధ పథకాల క్రింద రూ.310 కోట్లు మంజూరైనట్లు వివ రించారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివి ధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు, రేష న్‌కార్డులు అందిస్తున్నామని ఆయన వివరించారు. భూమిలేని నిరుపేద కుటుంబాలలో వెలుగులు నిం పేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అం దజేస్తున్నామని చెప్పారు.

నిధుల వివరాలు

అభివృద్ధి చేయనున్న రోడ్డు	మంజూరైన నిధులు
ఇర్విన్-కుర్మేడ్	రూ.2.40 కోట్లు
చరికొండ-పల్లెచెల్క తండా	రూ.1.18 కోట్లు
గట్టుఇప్పలపల్లి-జూలపల్లి	రూ.2.41 కోట్లు
అందుగుల-పల్లెతండా	రూ.2 కోట్లు
చింతపల్లి-మెదక్‌పల్లి	రూ.1.96 కోట్లు
ఆర్అండ్‌బీ రోడ్- అందుగుల	రూ.1.80 కోట్లు
బాలాజీనగర్-రేకులకుంటతండా	రూ.93 లక్షలు
బోలెపల్లి గేటు-మంగళికుంట తండా	రూ.కోటి
తలకొండపల్లి-రావిచేడ్	రూ.1.90 కోట్లు

అభివృద్ధికి ఆచారి కలిసిరావాలి

కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి తనతో కలిసిరా వాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. తనకు ఎవరిపై ద్వేషం, భేషజాలు లేవని తన ధ్యేయం తన సంకల్పం కల్వకుర్తి అభివృద్ధే అని చెప్పారు. ఎమ్మెల్యేగా ప్రజలు తనకు ఇచ్చిన అవకా శాన్ని బాధ్యతగా భావిస్తున్నానన్నారు. అభివృద్ధి విషయంలో అందరూ కలసికట్టుగా తోడై ఈ ప్రాం తవాసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలసి ప్రత్యేక నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేద్దామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు యాట నర్సింహ, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కిషన్‌రెడ్డి, నారాయణ, మాజీ వైస్ చైర్మన్ కేశవులు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు జగన్, ప్రభాకర్‌రెడ్డి, బిచ్చానాయక్, మాజీ అధ్యక్షుడు రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీశైలం, కాంగ్రెస్ నాయ కులు హన్మానాయక్, మానయ్య, రమణారెడ్డి, శ్రీకాంత్, ఫరీద్, అలీం, నాజర్, శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్, జవహర్‌లాల్‌నాయక్ తదితరులు పాల్గొ న్నారు.

మండల ఏర్పాటుకు వినతి

మాడ్గుల: మండల పరిధిలోని ఇర్విన్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని అఖిల పక్ష పార్టీల నాయకులు మంగళవారం కల్వ కుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డిను కలిసి వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వా యర్ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. ఇర్విన్ మండలం ఏర్పాటు చేస్తే చుట్టు పక్కల గ్రామాల ప్రజల సమస్యలు తీరుతాయని ప్రభుత్వం వెంటనే మండల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకో వాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి సానుకూలంగా స్పందించినట్లు అఖిల పక్షం నాయకులు తెలిపారు.

బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి శూన్యం

హుడాకాంప్లెక్స్: బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అన్ని వైఫల్యాల విధ్వంసమే తప్పా అభివృద్ధి లేదని సరూర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయిని శంకర్‌యాదవ్ అన్నారు. మంగళవారం సరూర్‌నగర్‌లోని ఏఆర్ గార్డె న్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తుండడంతో జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఓడినా బలంగా నిలబడిన కేఏ ల్లార్‌కు ప్రతి అడుగును వ్యతిరేకిస్తున్నార న్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని రేవం త్‌రెడ్డి సర్కార్ అమలు చేస్తుందని పేర్కొ న్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌యాదవ్, జిల్లా అధి కార ప్రతినిధి ఎంఏ గుల్షానీ, ఎస్.ధన్‌రా జ్‌గౌడ్, జంగారెడ్డి, అరుణ, సంగీత, షఫీ, మహమ్మద్ నయీం, నరేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన శత చండీయాగం



యాగంలో పాల్గొన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, నాయకులు

కందుకూరు: మండలంలోని దాసర్లపల్లి పరి ధిలో గల శ్రీమాత క్షేత్రంలో చండీ ఉపాస కులు రేవెళ్ల రాజుశర్మ ఆధ్వర్యంలో కొనసాగు తున్న శ్రీరుద్ర సహిత శత చండీ యాగం మూడోరోజు మంగళవారం కొనసాగింది. వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య 108 యజ్ఞ గుండాలతో శ్రీరుద్ర సహిత శత చండీ యాగాన్ని నిర్వహించి మహా పూర్ణాహుతి చేశారు. కాగా యాగంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తీగల కృష్ణారెడ్డి, జైపాల్‌యాదవ్, ఏసీపీ లక్ష్మీ కాంత్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్‌ముది రాజ్, జి.రాజేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి, జిల్లా గ్రంథా లయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురం గారెడ్డి, మాజీ ఎంపీపీ మంద జ్యోతిపాండు, నాయకులు పాల్గొని పూజలు చేశారు.

ఎల్లమ్మ ఆలయంలో పూజలు



భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని రావి ర్యాల సూర్యగిరి ఎల్లమ్మ తల్లి కొంగు బంగా రంలా మారింది. మంగళవారం అమ్మవారికి ఇష్టమైనరోజు కావడంతో దర్శనం కోసం భక్తులు ఉదయం నుంచే క్యూలో ఉన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు, బోనం సమర్పించుకున్నారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆ ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, ఈఓ మోహన్‌రావు, అర్చకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

మైక్‌సెట్ అందజేత

షాద్‌నగర్‌రూరల్: ఫరూఖ్‌నగర్ మండల పరి ధిలోని ఎలికట్ట ప్రాథమికోన్నత పాఠశాలకు మంగళవారం మేడ్చల్‌కు చెందిన న్యాయవాది వాసుదేవరాజు, స్వాతి దంప తులు మైక్‌సెట్(సౌండ్ సిస్టమ్), విద్యార్థులకు డ్రై ఫ్రూట్స్ లడ్డూలను అందజేశారు. ఈ సం దర్భంగా హెచ్ఎం సక్కుబాయి మాట్లాడు తూ.. ప్రతి ఒక్కరూ దానగుణాన్ని అలవర్చు కొని, సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు దాతను పూలమాలలు, శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదా లను తెలియజేశారు.

ప్రభుత్వ పాఠశాలలకు నిధులు కేటాయించాలి

బీఎస్పీ రాష్ట్ర కన్వీనర్, మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్

బడంగ్‌పేట్: ప్రభుత్వ స్కూళ్లను స్థానిక సంస్థల్లో, మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లో విలీనం చేసి పేద విద్యార్థుల చదువులకు అన్ని వసతులు కల్పించేం దుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని బీఎస్పీ రాష్ట్ర కన్వీనర్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ ప్రస్తుత ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బడంగ్ పేట్ కార్పొరేషన్‌లో ఐదేళ్ల పాలనలో దిగ్విజయం గా పూర్తి చేసుకున్నందుకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధికి కార్పొరేషన్‌లో రూ.450 కోట్లు వెచ్చించామన్నారు. ఆయా కార్పొరేషన్‌లో ఉన్న ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులు కల్పించడానికి నిధులు ఎందుకు కేటా యించడం లేదని ప్రభుత్వాన్ని, గత పాలకవర్గాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం పునరాలోచన చేసి పేద పిల్లలు చదువుకుంటున్న ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ముందుకురావాలని కోరారు. డిప్యూటీ మేయర్‌గా తనకు అవకాశం కల్పించి సహకారం అందించిన స్థానిక ఎమ్మెల్యే, మేయర్, కార్పొరేటర్లు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాద రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్: ప్రమాద రహిత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే వీర్లప ల్లి శంకర్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని ఎంవీఐ వాసు ఆధ్వర్యంలో మంగళవారం భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలను అరికట్టాలంటే వాహనదారుల్లో చైతన్యం రావాలన్నారు. ప్రతీ వాహనదారుడు విధిగా రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించి ప్రమాదాల బారిన పడి నవారు ఎందరో ఉన్నారన్నారు. అదేవిధంగా ఇటీవల కాలంలో జరిగిన ప్రమాదాలను పరిశీ లిస్తే.. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమా దాలు జరిగిన ఘటనలే అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ట్రాన్స్‌పోర్టు శాఖ డిప్యూటీ కమిషనర్ సదానందం మాట్లాడుతూ.. ప్రమాదాల నివారణకు రోడ్డు రవాణాశాఖ ఆధ్వ ర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. లైసెన్సులు లేకుం డా, వాహనదాల ధ్రువపత్రాలు లేకుండా ఎవరూ వాహనాలు నడిపించొద్దన్నారు. సామర్థ్యానికి మం చి అధికంగా ప్రయాణికులను వాహనాల్లో ఎక్కిం చుకోవద్దన్నారు. ప్రమాదరహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని సూచిం చారు. కార్యక్రమంలో ఏసీపీ రంగస్వామి, ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్, పట్టణ సీఐ విజయ్‌కుమార్, ఎస్ఐ బలరాం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, నాయకులు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, సయ్యద్ సాధిక్, రఘునాయక్, బస్వం, ఇబ్రహీం, బాల్‌రాజ్, రవికు మార్, తుపాకుల శేఖర్, రాయికల్ శ్రీను, సీతారాం , అశోక్, విజయేందర్, లక్ష్మణ్, శంకర్, వాసు తది తరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలకు స్థలం కేటాయింపు



ప్రిన్సిపాల్‌కు ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామం అలీసాబ్‌గూడ గ్రామ శివారులో పాలిటె క్నిక్ కళాశాల నిర్మాణానికి మంగళవారం ప్రభుత్వం స్థలం కేటాయించింది. అలీసాబ్‌గూడ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 21లో సెరీకల్చర్ శాఖకు సంబంధించిన 3 ఎకరాల స్థలాన్ని పాలిటె క్నిక్ కళాశాల నిర్మాణానికి కేటాయిస్తూ ప్రభుత్వం జీఓను జారీ చేసింది. దీనికి సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కళాశాల ప్రిన్సిపాల్‌కు అందజేశారు. భూమి కేటాయింపు పనులు వెంటనే పూర్తి చేయాలని స్థానిక తహసీల్దార్‌కు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడంతో సర్వే పనులు కూడా పూర్తిచేశారు. ఈ సందర్భంగా కళాశాలకు భూమిని కేటాయించడంపై కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ పరమేశ్వర్ తదితరులు ఎమ్మెల్యేను సత్కరించారు.

రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు



అప్పోజీగూడ సమీపంలో కంకరతో తాత్కాలికంగా పూడ్చిన గుంతలు

మొయినాబాద్: ఒకప్పుడు ముఖ్యమంత్రి ఏ ఊరికై నా వస్తున్నారంటే ఆ ఊరి రోడ్లు వెంటనే బాగుపడే వి. సీఎం వెళ్లే రూట్‌లో రోడ్లు గుంతమయంగా ఉం టే బీటీ వేసేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ముఖ్యమంత్రి వెళ్లే రోడ్డు కూడా గుంతలమయంగానే ఉంటుంది. ఎక్కువ గుంతలు ఉన్నచోట అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకుంటున్నారు. మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి పొద్దటూరు రెవెన్యూలో ఏర్పాటు చేసిన ఎక్స్‌పీరియం పార్కు ప్రారంభోత్సవానికి మొయినాబాద్‌లోని చిలుకూరు రోడ్డులో వెళ్లారు. అయితే చిలుకూరు నుంచి వీరన్నపేట వరకు రోడ్డు అక్కడక్కడా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి అధ్వానం గా మారింది. సీఎం వస్తున్నారని నాలుగురోజుల నుంచి ప్రచారం జరుగుతున్నా అధికారులు రోడ్డు పరిస్థితిని పట్టించుకోలేదు. సీఎం రాకతో మంగ ళవారం ఉదయం 9 గంటల నుంచి అధికారులు ఉరుకులు పరుగులు పెట్టి రోడ్డుకు తాత్కాలిక మర మ్మతులు చేయించారు. రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో కంకర పోసి నింపారు. అధికారులు హడావిడిగా చేసిన తాత్కాలిక మరమ్మతులపై స్థానికులు చర్చిం చుకుంటున్నారు. గుంతల్లో పోసిన కంకర రోడ్డుపైకి వచ్చి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాపోతున్నారు.

అవగాహన లేమితో మాట్లాడటం సరికాదు

- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నటరాజన్

షాద్‌నగర్: కాంగ్రెస్ పార్టీ నాయకులు కనీస అవ గాహన లేకుండా మాట్లాడటం సరికాదని మున్సి పల్ మాజీ వైస్ చైర్మన్ నటరాజన్ అన్నారు. మంగ ళవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ.. షాద్‌నగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కే దక్కుతుందన్నారు. పదేళ్ల కాలంలో నిస్వార్థంగా పనిచేశారని, అక్రమ ఆస్తు లను కూడ గట్టుకోలేదన్నారు. బీఆర్ఎస్ హయాం లో మంజూరైన పనులకు శంకుస్థాపనలు చేస్తూ కాంగ్రెస్ నేతలు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. అదేవిధంగా ఫరూఖ్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాల విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అవాస్తవాలు మాట్లాడుతున్నారన్నారు. ఫరూఖ్‌నగర్ పాఠశాల అభివృద్ధి విషయంపై నిజని ర్ధారణ కమిటీ వేసి విచారణ చేయాలని సవాల్ విసిరారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డి మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ వారి కుమారుల గురించి కాంగ్రెస్ నాయకులు తప్పుగా మాట్లాడు తున్నారన్నారు. సమావేశంలో నాయకులు గుండు అశోక్, జూపల్లి శంకర్, మన్నె నారాయణ, చీపిరి రవి సుధాకర్, పిల్లి శేఖర్‌పులిజాల నవీన్‌కుమార్, , గుడ్డు యాదవ్, శీలం శ్రీకాంత్, రాజశేఖర్ తదిత రులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలకు ఆహ్వానం



ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఆమనగల్లు: పట్టణంలోని శ్రీకంఠ మహేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 30, 31 తేదీల్లో నిర్వహించే శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన, సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహావిష్కరణకు హాజరవ్వా లని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జాతీయ బీసీ సంక్షేమసంఘం అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్‌లను ఆల య కమిటీ సభ్యులు ఆహ్వానించారు. హైద్రాబా ద్‌లో వారి నివాసాలలో కలిసి ఆహ్వానపత్రిక అందజేశా రు. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ చైర్మన్ అల్లాజీగౌడ్, ప్రధాన కార్యదర్శి గంగా రవీందర్‌గౌడ్, గౌ డసంఘం అధ్యక్షుడు చుక్క నిరం జన్‌గౌడ్, నాయకు లు దుసకంటి యాదయ్య, సతీష్‌గౌడ్ ఉన్నారు.